# 13

# నీతిమంతుల బహుమానము

*“మన ప్రభువగు యేసు క్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక. మృతులలో నుండి యేసు క్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, అనగా అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరముచొప్పున మనలను మరల జన్మింపజేసెను”* (1 పేతురు 1:3, 4).

ప్రభువు చేసిన ఒక ఉత్కంఠపూర్వక వాగ్దానం: “పరలోకమందు మీ ఫలము అధికమగును” అనేది (మత్తయి 5:12; లూకా 6:23). ఈ లోకములో ఉన్న దానంతటికంటెను అత్యధికమైన పరలోకపు జీవితమనే నిరీక్షణ క్రైస్తవులమైన మనకు ఉంది (ఎఫెసీ. 4:4). ఈలాటి నిరీక్షణ దీవెనకరమైనదై క్రైస్తవ జీవితాన్ని ధన్యం చేస్తుంది. పరలోకాన్ని గూర్చి యిన్ని పాటలు మరి ఏ జనమునకు లేవు సరిగదా. వసింపబోవు యింటిని గూర్చి అంత తరచుగా పాడేవారు ఎవరూ ఉండరు. దుఃఖము, నిరాశలకు యితరులను నడిపించే అనేక కష్టాలు బరువుల గుండా పరలోకాన్ని గూర్చిన మన ఎదురు చూపు మనలను తీసికొని పోతుంది (1 థెస్స. 4:13).

“మరణానంతరము బహుమానాలు ఏమి లేకపోయినా నరుడు భూమిమీద జీవించుచుండగా క్రైస్తవ జీవితం బహు శ్రేష్ఠమైన జీవితమైయుందని” ఒక వ్యక్తి అన్నాడు. దీనికి అనుకూలంగా పౌలు యిలా రాశాడు: “శరీర సంబంధమైన సాధకము కొంచెము మట్టుకే ప్రయోజనకరమవును గాని దైవభక్తి యిప్పటి జీవము విషయములోను రాబోవు జీవము విషయములోను వాగ్దానముతో కూడినదైనందున అది అన్ని విషయములలో ప్రయోజనకరమవును” (1 తిమోతి 4:8). ప్రభువైన యేసు ఈలాటిదే బోధించారు: వారికి “జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితి”నని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (యోహాను 10:10). సమృద్ధియైన జీవము సమస్యలు లేనిదని కాదు “క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించు వారందరు హింస పొందుదురు” అని పౌలు సూచించాడు (2 తిమోతి 3:12). “ఈ జీవితకాలము మట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారమైనయెడల మనుష్యులందరి కంటె దౌర్భాగ్యులమై యుందుము” అని హింసను సహించిన పౌలు అంటున్నాడు (1 కొరింథీ. 15:19). క్రీస్తు కొరకు అతడెదుర్కొన్న కష్టాలను గూర్చి యిలా తెలిపాడు: “మనుష్యరీతిగా, నేను ఎఫెసులో మృగములతో పోరాడినయెడల నాకు లాభమేమి? మృతులు లేపబడని యెడల – రేపు చనిపోదుము గనుక తిందము త్రాగుదము” (1 కొరింథీ. 15:32; యెషయా 22:13 చూడు).

ఈ జీవితంకంటెను ఎదురు చూడవలసిందే ఎక్కువగా ఉన్నట్టు క్రొత్త నిబంధన మనకు యిస్తుంది. రక్షింపబడినవారి నిత్య నివాసము పరలోకమనే భావం లేఖనాల్లో తరచుగా ప్రస్తావించబడకపోయినా, లేక వివరంగా వర్ణింపబడకపోయినా, పరలోకపు దీవెనలు అనేకసార్లు జాడగా సూచించబడ్డాయి.

పరలోకము మన నివాసం కానున్నదనే మన క్రైస్తవ నిరీక్షణ సంతోషాన్ని కలిగిస్తుంది (రోమా 12:12). పాత నిబంధన క్రింద ఉన్నవారికి ఇచ్చినదానికంటెను యిది బహు శ్రేష్ఠమైన వాగ్దానమైయుంది (హెబ్రీ. 8:6; 10:34). వారికి చేయబడిన నిబంధనను వారు అనుసరించిన యెడల, కనాను దేశము, దీర్ఘకాల సిరిసంపదలతో వర్థిల్లునట్లు వాగ్దానం పొందారు (ద్వితీయో. 4:13; 5:33). మనం అందుకున్న వాగ్దానం అంతా కేవలము పునరుత్థానమే అయి ఉంటే దేవుడు ఇశ్రాయేలీయులకు భూమిమీద కలుగుతుందని అనుగ్రహించిన వాగ్దానంకంటె శ్రేష్ఠమేమీ కాదు (ద్వితీయో. 28:1-14). ఏదియెలాగున్నా భూమిమీద ఒక ప్లాట్ స్థలం, అభ్యుదయము, దీర్ఘాయువుకు బదులు నిరంతరము పరలోకములో నివాసమనేది మన నిరీక్షణయైయుంది (1 పేతురు 1:3, 4).

## పరలోకము ఎట్టిదైయుంటుంది?

బైబిల్లో వర్ణింపబడినట్టు పరలోకాన్ని మనం అర్థం చేసికొనడానికి గాను, గత పాఠంలో మనం చదివినట్టు, ఆంగ్లంలో "heaven" అనేది మూడు వ్యత్యాసమైన పరిధులుగా ఉపయోగించబడింది (2 కొరింథీ. 12:2-4): (1) మేఘాలుండే ఆకాశము (ద్వితీయో. 11:11) మరియు పక్షులు ఎగురు చోటు (కీర్తన. 79:2), (2) నక్షత్రములు నక్షత్రరాసులతో నింపబడిన విశ్వం (ఆది. 1:14-18; ద్వితీయో. 1:10), (3) దేవుని నివాస స్థలము. అక్కడ భూమిమీదనుండి విమోచింపబడినవారు నిరంతరం ఉంటారు (1 పేతురు 1:3, 4). ఈ చివరి సంగతి ఈ పాఠంలో మన చర్చనీయాంశమైయుంది.

*"పరలోక రాజ్యము" అనే పద ప్రయోగము (1) దేవుని నిత్యరాజ్యము (మత్తయి 13:43), (2) రక్షింపబడినవారికొరకు సిద్ధపరచబడిన రాజ్యము (మత్తయి 25:34) మరియు (3) సమీపించినదని క్రీస్తు ప్రకటించిన రాజ్యము; దానిని గూర్చి ప్రకటించుటకు ఆయన యితరులను పంపిన రాజ్యము.* ఈ రాజ్యము "పరలోక రాజ్యమని" (మత్తయి 4:17); "దేవుని రాజ్యమని" (మార్కు 1:15); "నా రాజ్యము" (లూకా 22:30); "తాను ప్రేమించిన తన కుమారుని రాజ్య"మని (కొలస్సీ. 1:13) సూచించబడింది. ఈ పదాలన్నింటిని కూర్చే ఏక సూత్రముంది, ఎందుకంటె వీటిలో ప్రతి ఒక్కటి పరలోకాన్ని సూచిస్తాయి. సమీపంగా ఉందని ఆయన ప్రకటించిన, క్రీస్తు యొక్క ప్రత్యేకమైన ప్రాంతం (మత్తయి 4:17), తన ఆరోహణముతో ఆరంభమై (ఎఫెసీ. 1:19-23), ఆయన తిరిగి ప్రత్యక్షమగుటతో అంతమౌతుంది (1 కొరింథీ. 15:24). వారి నిత్య బహుమానంగా రక్షింపబడినవారు ప్రవేశించే రాజ్యాన్ని ఈ పాఠం నొక్కి చెప్తుతుంది (మత్తయి 25:34). ఈ లేఖనాల్లోని ప్రతి ఒక్కదానిలో ఆ పదానికి సందర్భానుసారంగా తీర్మానం తోస్తుంది.

పరలోకమనేది స్పృశించగలిగింది, భౌతికమైన పరిధికి సంబంధించింది కాదు

గనుక, దాన్ని వర్ణించడానికి ఉపయోగించబడే భౌతిక పదజాలము ఆత్మసంబంధమైన పరిధి యొక్క వాస్తవాలను కేవలం సూచనప్రాయంగా సూచిస్తాయని మనం గ్రహించాలి. “మేము దృశ్యమైనవాటిని చూడక అదృశ్యమైనవాటినే నిదానించి చూచుచున్నాము ... ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు అదృశ్యమైనవి నిత్యములు” (2 కొరింథీ. 4:18).

ఆత్మ సంబంధమైన నివాస స్థలముగా నుండునట్లు భూమి మార్పు పొందదు. పునర్నిర్మాణము చేయబడదు: అది నిజమైతే, “–ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని” చెప్పిన సింహాసనాసీనుడైన వాని మాటలను మనం పట్టించుకొనడం లేదన్న మాట (ప్రకటన 21:5). లేకుంటే, “అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను ...” అనే అక్షరార్థమైన మాటలను మనం లక్ష్యపెట్టడంలేదన్న మాట (ప్రకటన 21:1).

భూలోకానికి ఎరుకైన బహు ఖరీదైన వస్తువులతో నూతన యెరూషలేము, రక్షింపబడినవారి కొరకు కట్టబడిన పట్టణమని వర్ణింపబడింది (ప్రకటన 21:11–21). ఆలాటి వర్ణన మానవ ఊహాతీతమైనదియు భీతిగొల్పునంత గొప్పదియునైయుంది. మర్త్యులమైన మనకు ఆలాటి చిత్తాన్ని యివ్వాలని దేవుడు కోరాడు. తన రాజ్యములో మనము మహిమ పరచబడునప్పుడు, భక్తితో భీతిల్లుతాం (1 థెస్స. 2:12; హెబ్రీ. 2:10), ప్రత్యక్షమయ్యే మహిమను కన్నులార చూస్తాం (రోమా 8:18), ఆ మహిమలో పాలుగలవారమైయుంటాం (1 పేతురు 5:1). తన “పరిశుద్ధులయందు” ఆయన మహిమ పరచబడతాడు (2 థెస్స. 1:10). అది గతించిపోయే స్థలం కాదని, పరలోకపు పౌరులుగా మనకు అది ప్రసాదింపబడుతుందని, అది, “ఎక్కువగా నిత్యమైన మహిమా భారము” కలిగి పోల్చలేనిదై యుంటుంది (2 కొరింథీ. 4:17). భూలోకంతో పోల్చితే, అది “మరి శ్రేష్టమైనదియు స్థిరమైనదియునైన స్వాస్థము”ను మరియు (హెబ్రీ. 10:34). “పరలోకసంబంధమైన దేశమునైయున్నది” (హెబ్రీ. 11:16).

పరలోకాన్ని గూర్చిన శుభవార్త ఏమంటే అది ఎల్లప్పుడు ఉంటుంది, ఎల్లప్పుడు అదేవిధంగా ఉంటుంది. అది గతించిపోయే ఈ భూమివలె ఉండదు. “అక్షయమైనదియు, నిర్మలమైనదియు వాడబారనిదియునైన స్వాస్థ్యము” పరలోకంలో మనకు కలుగుతుందని నిరీక్షిస్తున్నాం (1 పేతురు 1:4). “చిమ్మటయైనను, తుప్పైనను దాని తినని, దొంగలు కన్నము వేసి దొంగలింపని ధనము ఉండే స్థలము పరలోకము” (మత్తయి 6:20; లూకా 12:33). పరలోకంలో ప్రవేశించే ప్రతివానికి నూతన దేహం ఉంటుంది, “చేతిపని కాక దేవునిచేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని యెరుగుదుము” (2 కొరింథీ. 5:1).

పరలోకంలో మనకు ఉండబోయే మహా గొప్ప భాగ్యము – దేవునితోను, క్రీస్తు ప్రభువుతోను, పరిశుద్ధాత్మతోను, రక్షింపబడిన సకల జనులతోను నిత్యత్వమంతటను సహవాసం కలిగియుండడం (ప్రకటన 21:3). పరలోకంలో మనకు ఉండబోయే సహవాసంతో భూమిమీద ఉండే ఏ సహవాసం పోల్చదగింది కాదు.

పరలోక మహిమను, అక్కడ అనుభవించబోయే సహవాసాన్ని ఒక్క క్షణము మనం వీక్షించగలిగినట్టయితే, మనం అక్కడికి వెళ్లి మెలుకువగా ఉండగలిగే ప్రతి క్షణాన్ని

అనుభవించాలనే కుతూహలం గలిగి, దాని కొరకు కలలు కంటూ, ఆ పక్షంగా పని చేస్తూ, దానికొరకు ప్లాన్ చేస్తూ ఉంటాం. పౌలు యిలా రాశాడు: "మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాము" (రోమా 8:18).

## పరలోకంలో ఏమి ఉంటుంది?

పరలోకాన్ని అర్థం చేసికొనడానికి గుర్తులు ఉపయోగించబడతాయి. భూలోకంలో మనకు అవసరమైనట్టు, పరలోకంలో సూర్యుడు, చంద్రుడు లేక దీపముగాని, మరి ఏ విధమైన వెలుగు గాని అవసరముండదు, ఎందుకంటే, గొర్రెపిల్లయే దానికి దీపమై యుంటారు (ప్రకటన 21:23, 25; 22:5). దేవుడు మనకు సమీపంగానే ఉంటాడు, అంటే మనకు అక్కడ దేవాలయం అవసరముండదు, ఎందుకంటే, దేవుడును గొర్రెపిల్లయు దేవాలయమైయుంటారు (ప్రకటన 21:22).

మనకు భౌతికమైన ఆహారం అక్కడ ఉండదు, జీవజలముల నది యొక్క నీటివలనను, జీవవృక్ష ఫలములవలనను మనం పోషింపబడతాం (ప్రకటన 22:1, 2). ఇకనెన్నడు దేవునికి దూరం కాము, ఎందుకంటే, "ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడా ఉన్నది, ఆయన వారితో కాపురముండును, వారాయన ప్రజలైయుందురు, దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును" (ప్రకటన 21:3). దేవుని యొక్కయు గొర్రెపిల్ల యొక్కయు సింహాసనం అక్కడ ఉంటుంది. ఇందును బట్టి, అక్కడ ఏ శాపమును ఉండదు (ప్రకటన 22:3). మన నూతన నిత్య నివాసంలో నీతి నిలిచియుంటుంది (2 పేతురు 3:13).

## మనం ఎలా ఉండబోతాం?

మన భౌతిక దేహాలు ఆత్మ సంబంధమైన దేహాలుగా మార్చబడతాయి (1 కొరింథీ. 15:44, 51–54). మనం ప్రవేశించే ఆత్మ సంబంధమైన పరిధికి భౌతికమైన దేహాలు పనికిరావు, ఎందుకంటే, "రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనవు" (1 కొరింథీ. 15:50). దేవుడు ఆత్మ గనుకను (యోహాను 4:24), దేవదూతలు ఆత్మలు గనుకను (హెబ్రీ. 1:14). ఆత్మసంబంధమైన దేవుని పరిధి వారికి సహజమైయుంటుంది. ఆ పరిధిలో దేహము ఎట్టిదైయుంటుందో మనం గ్రహించలేము గాని, "ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన ఉన్నట్టుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుము" అనే అభయం మనకియ్యబడింది (1 యోహాను 3:2). దేవుని మనం చూడాలంటే, మనం ఆయన పరిధిలోనికి ప్రవేశించాలి, భౌతికమైన శరీరంలో ఉండి మనము దేవుని చూడలేం (1 తిమోతి 6:16). "మన దీన శరీరమును మహిమగల తన శరీరమునకు సమరూపమైనదిగా" క్రీస్తు ప్రభువు మార్చుతారు (ఫిలిప్పీ. 3:20, 21; RSV). మన భౌతిక దేహాలు ఆయనను చూచి బ్రతుక లేవు (నిర్గమ. 33:20) కాని ఇది సంభవించినప్పుడు "మనమాయన ముఖ దర్శనం చేసికొంటాం" (ప్రకటన 22:4).

మనం మార్పు పొందినప్పుడు, పరలోక నివాసుల "మహిమగలవారమై" యుంటాం. మహిమ, ఘనత, అక్షయతలో ప్రవేశించి (రోమా 2:7, 10), మనమాయనతో కూడా మహిమపరచబడతాం (రోమా 8:17). మన నూతన స్థితిలో, మన తండ్రి రాజ్యములో "సూర్యుని వలె తేజరిల్లు" దుము (మత్తయి 13:43). "మరియు మనము మంటినుండి పుట్టినవాని పోలికను ధరించిన ప్రకారము పరలోక సంబంధి పోలికయు ధరింతుము" (1 కొరింథీ. 15:49).

"నిత్య జీవము" కలిగిన నిత్య జీవులమైయుండి, మరణము లేని వారమైయుంటాం (లూకా 20:36; ప్రకటన 21:4). "నిత్య జీవము" జీవము యొక్క లక్షణము, జీవము యొక్క పరిమాణం, ప్రస్తుతము కలిగియున్న దానిని సూచిస్తుంది[1] మరియు ప్రభువైన యేసునందు విశ్వాసముంచి ఆయనను సేవించినందుకు బహుమానంగా మనం పొందబోయేదాన్ని సూచిస్తుంది.[2]

మృతులైన అవినీతిపరులు జీవించుతునే ఉంటారు. అయితే వారి నిత్య ఉనికి "నిత్య జీవముగా" భావించబడదు, అయితే అది "నిత్యమరణ" మనబడుతుంది, అగ్నిగుండములో – రెండవ మరణమనబడుతుంది (ప్రకటన 20:14).

## మనం ఏమి చేస్తుంటాము?

ఒకవేళ మన మంచికేకావచ్చు, పరలోకంలో మనం ఏమి చేస్తూ ఉంటామో దేవుడు మనకు చెప్పలేదు. మనం భౌతిక శరీరంతో కూడి ఉన్నందువలన ఆత్మ ఏం చేస్తుంది అనే విషయం మనకంత కుతూహలం కలిగించదు. నేను బాలుడనైయుండగా, నేను పెద్దవాడను కాకుంటే బాగుండేదేనని అనుకునేవాడనే, ఎందుకంటె పెద్దవారి పనులన్నీ విసుగు పుట్టిస్తాయి. మన ఆనందమంతా భౌతికమైన విషయాలపై ఆధారపడియున్నందున, పరలోకపు ఆత్మసంబంధమైనవాటి పై ఉల్లసించడం యిప్పుడు కష్టంగా ఉండవచ్చు.

పరలోకంలో మనకు కేవలం ఆనందమే తెలుస్తుంది. ఎందుకంటె, "ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని" (ప్రకటన 21:4). మనకు దుఃఖము కలిగించిన భౌతికమైన సంగతులు లేక మనకు శాపముగా ఉండినవి యికను ఉండవు (ప్రకటన 22:3). రక్షింపబడినవారు తమ యజమానుని "సంతోషములో" పాలు పొందుతారు (మత్తయి 25:21, 23). ఈ జీవితంలోని ప్రయాసలను మానుకుంటారు (ప్రకటన 14:13; హెబ్రీ. 4:8–11).

నిత్యత్వమంతటిలో మనం ఆనందిస్తాం, ఎందుకంటె, మనము తండ్రితోను (ప్రకటన 21:3), ప్రభువుతోను (యోహాను 12:26[3]), దేవదూతలతోను (లూకా 9:26); రక్షింపబడినవారందరితో ఉంటాం (మత్తయి 13:43). మనం యేసును సంతోషంగా సేవిస్తాం (ప్రకటన 22:3), ఆయనతో నిరంతరము ఏలుతూ ఉంటాం (2 తిమోతి 2:12; ప్రకటన 22:5) ఆయన తన పరిశుద్ధులయందు మహిమపరచబడతారు (2 థెస్స.

1:10), అంటే, తనచే రక్షింపబడినవారిచేత ప్రభువు బహుగా ఘనపరచబడతారు (ఫిలిప్పీ. 2:10, 11). ప్రేమ, సహవాసము, సంతోషము అనేవాటికి పరలోకము అద్భుతమైన స్థలమైయుంటుంది.

## పరలోకానికి వెళ్లేదెవరు?

"-ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును" (మత్తయి 7:21). "తనకు విధేయులైనవారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను" (హెబ్రీ. 5:9). "నిత్యజీవము పొందువారు, సత్క్రియలను ఓపికగా చేయుచు, మహిమను ఘనతను అక్షయతను వెదకువారు" (రోమా 2:7), మరియు "సత్ క్రియ చేయు ప్రతివాడు" (రోమా 2:10).

పరలోకపు మహిమలు యోగ్యతలను బట్టికాక, కృపనుబట్టి అనుగ్రహించబడతాయి (2 థెస్స. 2:16). మన మంచి క్రియలచేత పరలోకాన్ని సంపాదించుకున్నట్టు మనము అతిశయపడము (ఎఫెసీ. 2:8, 9; తీతు 3:5). "మేము చేయవలసినవే చేసియున్నామని చెప్పుకుంటాం" (లూకా 17:10).

పరలోకము మనకు వారసత్వముగా యివ్వబడుతుంది.[4] వారసత్వముగా సంపాదించు కున్నది కాదు; అది బహుమానమే. వారసులైనవారందరు దేవుని కుమారులైయున్నారు (రోమా 8:16, 17; గలతీ. 3:6, 7, 29). నీటిమూలముగాను ఆత్మమూలముగాను తిరిగి జన్మించడంవలన (యోహాను 3:5), మనం దేవుని మూలంగా జన్మిస్తాం (యోహాను 1:12, 13), విశ్వాసము బాప్తిస్మము అనేవాటి ద్వారా, దేవుని పిల్లలమై పరలోకపు వారసులమౌతాము (గలతీ. 3:26, 27).

పరలోకంలో ప్రవేశింపనివారు దేవునికి విరోధంగా తిరుగుబాటు చేసి అవినీతి జీవితాలు జీవించినవారు (1 కొరింథీ. 6:9 10; గలతీ. 5:19-21). వారు క్రీస్తు రక్తముచే శుద్ధీకరింపబడనందున, వారు అపవిత్రులై పరలోకములో ప్రవేశింపలేనివారై యుంటారు (ప్రకటన 21:27; 2 పేతురు 3:13). పరలోకంలో ప్రవేశించే వారు క్రీస్తు రక్తములో శుద్ధీకరించినవారైయుంటారు (ఎఫెసీ. 5:25-27; కొలస్సీ. 1:19-22).

## అందరు ఒకే విధంగా బహుకరింపబడతారా?

దేవుడు వెవ్వేరు అంతస్థులుగా బహుమానాలిస్తాడని కొందరు తీర్మానానికి వచ్చారు. "నీతి కిరీటము" (2 తిమోతి 4:8), "మహిమ కిరీటము" (1 పేతురు 5:4), "జీవ కిరీటము" (ప్రకటన 2:10; యాకోబు 1:12) - అని మూడు రకాలైన కిరీటాలు ప్రస్తావించబడినందున కొందరు యిలాటి తీర్మానానికి వచ్చారు. ఇది బహుమానాల్లో, అంతస్థులు కాక, నీతిమంతులకందరికి కలుగు దీవెనల వర్ణనలైయుండవచ్చు.

అందురు ఒకే విధమైన బహుమానాలు పొందుతారనే మంచి కేసును ఆలోచించవచ్చు. ఆయా గంటలలో పనిచేసిన కూలివానిని గూర్చిన ఉపమానంలో, - అంటే ఒక

గంటనుండి రోజంతా పని చేసినవారి ఉపమానంలో, అందరు ఒకే కూలిని పొందినట్టు ప్రభువైన యేసు తెలిపారు (మత్తయి 20:2–15). సమస్తమును వదులుకున్నవారు నిత్యజీవము పొందుతారని కూడ ఆయన బోధించారు (లూకా 18:30), కాని శ్రేష్ఠమైన బహుమానాలను గూర్చి ఆయన ఏమీ చెప్పలేదు. ఒకనికంటె మరియొకనికి దేవుడు ఎక్కువైన బహుమానం యివ్వగలడు కాని, పరలోకానికి యెవడును పాత్రుడు కాడు – దేవుడు అందరికి ఒకేవిధమైన బహుమానాలు, ఆ ఉపమానంలో చెప్పబడినట్టు యిచ్చియున్నా (మత్తయి 20:2–15), ఆయన యింకను కృపచూపువాడై యుంటాడు.

## మనం ఒకరినొకరం గుర్తుపడతామా?

మనం ఒకరినొకరం గుర్తుపట్టామంటే, పరలోకంలో మనకు దుఃఖముంటుంది. ఎందుకంటె, మన ప్రియులలో కొందరు అక్కడికి వచ్చియుండరు గనుక, ఇది సమస్య కావచ్చు. అయినా, పరలోకానికి పోయే మనకు దేవుని న్యాయం ఎరుకైయుంటుంది. ఈ హేతువును బట్టి, ఆయన యిచ్చే ఏ తీర్పుతోనైనా మనం సంతృప్తి చెందుతాం.

మన ఆత్మ సంబంధమైన దేహాలు భౌతికమైన దేహాలుగా ఉండవు గనుక మనం ఒకరి నొకరం గుర్తు పట్టలేమని కొందరు తీర్మానించారు. తమ దేహాలను విడిచిన తరువాత ధనవంతుడు అబ్రాహాము రొమ్మున ఉన్న లాజరును గుర్తుపట్టగలిగాడు. క్రీస్తు రాకడయందు థెస్సలొనీకయులు తన మహిమయు ఆనందమునైయుందురని పౌలు వారికి తెలిపాడు (1 థెస్స. 2:19, 20). రక్షింపబడినవారి మధ్య వారున్నట్టు ఎరుగకుండ, గుర్తు పట్టకుండ వారు అతని ఆనందానికి ఎలా కారకులై ఉంటారు? తమకు ఉన్న రక్షింపబడిన స్నేహితులతోను, భూలోకంనుండి రక్షింపబడిన వారందరితోను నీతిమంతులు పరలోకములో సహవాసాన్ని అనుభవిస్తారు.

## ముగింపు

మనం కన్న కలల కంటెను అత్యధికంగా ఉండే అద్భుతమైన చోటు పరలోకం. ప్రభువైన యేసు ఉన్నచోట మనం ఉండడమే మనకున్న ఘనమైన కోర్కెయై ఉంది. పరలోకంలో నిత్యత్వమంతటిలో ఆత్మ సంబంధమైన నూతన ఉనికిని మనం అనుభ వించుతాం, అక్కడ అద్భుతమైన సహవాసముంటుంది. దుఃఖమైనను, ఏడ్పైనను, వేదన యైనను యికను ఉండదు, అక్కడ ఉండేదంతా సంతోషము, సమాధానము, ఆనందమునే.

---

సూచనలు

[1]యోహాను 3:36; 5:24; 6:47, 54; 1 యోహాను 5:11, 13 చూడు. [2]మత్తయి 19:29; మార్కు 10:30; లూకా 18:30; యోహాను 10:28; రోమా 2:7; 6:22; 1 తిమోతి 6:12 చూడు. [3]యోహాను 14:3; 17:24; 2 కొరింథీ. 5:6–8; ఫిలిప్పీ. 1:23; కొలస్సీ. 3:4; 1 థెస్స. 4:17. [4]అపొ. 20:32; 26:18; ఎఫెసీ. 1:11, 14, 18; 5:5; కొలస్సీ. 1:12; 3:24; హెబ్రీ. 9:15; 1 పేతురు 1:4 చూడు.

# ప్రకటనలోని 144,000

144,000 మంది మాత్రమే పరలోకానికి వెళ్లి క్రీస్తుతో ఏలుబడి చేస్తుంటే, విమోచింపబడినవారిలో తక్కిన వారందరు పరదేశు అయిన భూమీమీద నివసింతురా? ప్రకటనలోని ఎక్కువగా గురుతులతోకూడిన భాగాలను కొందరు అక్షరార్థంగా తీసికొని, 144,000 మంది పరలోకానికి వెళ్లే అక్షరార్థమైన సంఖ్య అని వారు భావించారు. అక్షరార్థమైన తీర్మానాలు సమస్యలను తెచ్చిపెడతాయి.

(1) 144,000 ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రములవారుగా చెప్పబడింది. ఒక్కొక్క గొత్రపు జాబితా యిచ్చినా, అందులో దాను మినహాయించబడింది (ప్రకటన 7:4-8). అంటే దాని అర్థం అన్యజనులు ఎవరును పరలోకం వెళ్లరనేగదా?

(2) ఎవరును లెక్కింప శక్యముకాని సమూహము సింహాసనము యెదుట నిలిచియున్నట్టు వర్ణింపబడింది (ప్రకటన 7:9). సింహాసనము పరలోకమందున్నది[1] అంటే, లెక్కింప జాలని సమూహము పరలోకంలో ఉంటారనేగా, అంటే, 144,000 మందియే కాదు.

(3) మనకు ఒక్కటే నిరీక్షణ (ఎఫెసీ. 4:4), అది వాగ్దానం చేయబడిన స్వాస్థ్యము, అది పరలోకమందు ఉంది (కొలస్సీ. 1:5; 1 పేతురు 1:3, 4). భూమి కొందరికి నిరీక్షణగా, పరలోకము మరి కొందరికి నిరీక్షణగా ఉంటే, అవి రెండు నిరీక్షణలై యుంటాయి, ఒక్కటి కాదు.

(4) క్రైస్తవుల పౌరస్థితి పరలోకమందున్నది (ఫిలిప్పీ. 3:20). మనం పరలోకానికి దూరంగా ఉన్నంత కాలం, పరదేశులమును యాత్రికులునైయున్నాం (1 పేతురు 2:11). మన పౌరస్థితి ఎక్కడ ఉందో అక్కడ నివసించినప్పుడే, మనం స్వదేశంలో ఉన్నట్టు లెక్క. గనుక భూమి కాదు, పరలోకమే దేవుని పిల్లలందరికి నిత్య నివాసమైయుండాలి.

(5) మన కొరకు స్థలము సిద్ధపరచ ప్రభువైన క్రీస్తు వెళ్లారు – ఆయన ఎక్కడ ఉంటారో మనం కూడా అక్కడే ఉండాలని (యోహాను 14:3). ఆయన పరలోకానికి వెళ్లారు (1 పేతురు 3:22), గనుక మనం కూడా పరలోకానికి వెళ్లాలి.

(6) స్పృశించగల పరిధిగా, భూలోకము అనిత్యమైనదైయుండాలి (2 కొరింథీ. 4:18) గనుక, యిది గతించిపోతుంది (మత్తయి 24:35). ఈ భూమి కాల్చివేయ బడుతుంది (2 పేతురు 3:10), యిది మన నిత్య నివాసమైయుండదు.

(7) మన నిత్య నివాసము పరలోకమందున్నది (2 కొరింథీ. 5:1).

144,000 కేవలము క్రీస్తు ప్రభువు సంఘానికి గురుతైయుంది, వారిని గూర్చి చెప్పబడినదంతా సంఘాన్ని గూర్చి చెప్పబడింది. వాస్తవానికి, సంఘము యింతకంటె శ్రేష్ఠంగా వర్ణించబడలేదు.

| *144,000* వర్ణన | సంఘము | మంది |
|---|---|---|
| ప్రకటన 7:3 | దేవుని దాసులు | 1 పేతురు 2:16 |
| ప్రకటన 7:4 | ముద్రింపబడినవారు | 2 కొరింథీ. 1:22; ఎఫెసీ. 1:13; 4:30 |
| ప్రకటన 7:4 | దేవుని ఇశ్రాయేలు | గలతీ 6:16 |
| ప్రకటన 14:1 | సీయోను పర్వతము | హెబ్రీ. 12:22, 23 |
| ప్రకటన 14:1 | తండ్రి నామము ధరించినవారు | ఎఫెసీ. 3:15; ప్రకటన 3:12 |
| ప్రకటన 14:1 | క్రీస్తు నామము ధరించినవారు | యాకోబు 2:7; అపో. 11:26 |
| ప్రకటన 14:3 | కొనబడినవారు | అపో. 20:28 |
| ప్రకటన 14:4 | అపవిత్రులు కానివారు | ఎఫెసీ. 5:27 |
| ప్రకటన 14:4 | స్త్రీ సాంగత్యము ఎరుగనివారు | 2 కొరింథీ. 11:2 |
| ప్రకటన 14:4 | గొర్రెపిల్లను వెంబడించువారు | యోహాను 10:27; 1 పేతురు 2:21 |
| ప్రకటన 14:4 | ప్రథమ ఫలములు | హెబ్రీ. 12:23; యాకోబు 1:18 |
| ప్రకటన 14:5 | నోట అబద్ధము లేనివారు | |

"ఎవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహము" (ప్రకటన 7:9–17), సకల యుగములలో విమోచింపబడినవారు, ఈ జీవితంనుండి వెడలిపోయినవారు అయ్యుండ వచ్చు. ప్రకటనలో వర్ణించబడిన ఈ సమూహము నూతన యెరూషలేములో ప్రవేశించేవారుగానే ఉన్నారు: (1) వారు ప్రతి జనములోనుండి వచ్చినవారు (7:9; 21:24); (2) వారు తెల్లని వస్త్రములు ధరించినవారు (7:9; 19:14); (3) వారు గొర్రెపిల్లతో కూడనున్నవారు (7:9; 21:22; 22:1); (4) సింహాసనమున్న స్థలములో ఉన్నవారు (7:9; 22:3); (5) వారు రక్షింపబడినవారు (7:10; 21:27); (6) ఉదికిన వస్త్రములను ధరించినవారు (7:14; 19:8; 22:14); (7) వారు ఆయనను సేవింతురు (7:15; 22:3); (8) వారు దేవుని ఆలయములోనుందురు, దేవుడే ఆ ఆలయం (7:15; 21:22); (9) దేవుడు వారితో నివసించును (7:15; 21:3); (10) వారు ఆకలిగొనరు (7:16; 22:2); (11) వారు దప్పిగొనరు (7:16; 21:6; 22:1); (12) వారికి సూర్యుడు అక్కరలేదు (7:16; 21:23; 22:5); (13) వారికి జీవజలముంది (7:17; 21:6); మరియు (14) దేవుడే వారి కన్నీటిని తుడిచి వేస్తాడు (7:17; 21:4).

వాస్తవంగా, క్రీస్తునకు లోబడే మనమందరము, అక్షరార్థంగా 144,000 మందిమి కాదు, మనకందరికి నిత్యత్వమంతటిలో మహిమా యుక్తమైన పరలోకము ఏకైక నిరీక్షణయై యుంది. రక్షింపబడినవారందరు, సంఘము (ఎఫెసీ. 5:25–27), భూలోకము నుండి విమోచింపబడినవారందరు పరలోకమందు నిత్య జీవము పొందుదురు, ఇది మన ఏకైక నిరీక్షణయై ఉంది.

సూచన

[1]ప్రకటన 1:4; 3:21; 4:2–10; 5:1, 6–13; 6:16; 7:9–17; 8:3; 12:5; 14:3; 16:17; 19:4, 5.